## రాహుల్ గాంధీపై అసోం సీఎం తీవ్ర వ్యాఖ్యలు... మండిపడిన సీఎం కేసీఆర్



- సర్జికల్ దాడులపై ఆధారాలు చూపాలన్న రాహుల్
- రాజీవ్ కొడుకువే అనడానికి ఆధారాలేంటన్న అసోం సీఎం
- అసోం సీఎంను బర్తరఫ్ చేయాలన్న కేసీఆర్
- కళ్లు నెత్తికెక్కాయా? అంటూ ఆగ్రహం

పాకిస్థాన్ భూభాగంలో భారత్ సర్జికల్ దాడులు జరిపితే అందుకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేయగా, బీజేపీ నేత, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నువ్వు నిజంగానే రాజీవ్ గాంధీకే పుట్టావా? అని మేమెప్పుడైనా ఆధారాలు అడిగామా? అంటూ రాహుల్ గాంధీని ప్రశ్నించారు. అంతేకాదు, రాహుల్ గాంధీని 'ఆధునికతరం జిన్నా' అని అభివర్ణించారు. అయితే, ఈ వ్యాఖ్యలపై తెలంగాణ సీఎం కేసీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసోం సీఎం వ్యాఖ్యలను ఖండించారు. "రాహుల్ గాంధీ వాళ్ల నానమ్మ, నాన్న దేశం కోసం పనిచేస్తూ చనిపోయారు. వాళ్ల తాత స్వతంత్ర పోరాటం చేసి దేశానికి ప్రధానిగా వ్యవహరించాడు. ఆ పిలగాడు (రాహుల్ గాంధీ) కూడా ఇవాళ ఎంపీగా ఉన్నాడు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలపై ప్రజల తరఫున ప్రజాప్రతినిధులు కూడా నిలదీస్తారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యుడిగా ఉన్నాడు కాబట్టి, పెద్ద పార్టీ నేత కాబట్టి దేశానికి సంబంధించిన అంశం ఏదో అడిగాడు. దానికి అసోం ముఖ్యమంత్రి ఏమంటాడు? నువ్వు ఏ అయ్యకు పుట్టావో మేం అడిగామా? అని అంటాడు. ఇదేనా బీజేపీ సంస్కారం? అడగొచ్చా ఈ మాట? మోదీ, నడ్డా సమాధానం చెప్పగలరా? అసోం సీఎం వ్యాఖ్యలతో నా కళ్లమ్మట నీళ్లు తిరిగాయి. ఇదేనా హిందూ ధర్మం? ఓపికకు కూడా హద్దులుంటాయి. ఏం తమాషా చేస్తున్నారా? అహంకారమా? ఏం, కళ్లు నెత్తికెక్కాయా? ఆ అసోం సీఎంను బర్తరఫ్ చేయండి. ఎవరికి అన్యాయం జరిగినా మేం ప్రశ్నిస్తాం. తెలంగాణ గడ్డలోనే ఆ పౌరుషం ఉంది" అంటూ కేసీఆర్ నిప్పులు చెరిగేలా ప్రసంగించారు.

## పసిఫిక్ చిరు ద్వీపదేశంలో కరోనా... ఆపన్నహస్తం అందించిన భారత్



- దాదాపు రెండేళ్లపాటు కరోనాకు నో ఎంట్రీ
- అద్భుతరీతిలో కట్టడి చేసిన పసిఫిక్ దీవులు
- ఇటీవలే సరిహద్దులు తెరిచిన వైనం
- పసిఫిక్ దీవుల్లోనూ కరోనా ప్రవేశం

ప్రపంచంలో అత్యధిక దేశాలు గత రెండేళ్లుగా కరోనాతో అతలాకుతలం అవుతుంటే, పేద దేశాలైన పసిఫిక్ ద్వీపదేశాలు మహమ్మారి వైరస్ ను సమర్థంగా నిలువరించాయి. అయితే ఇటీవల పసిఫిక్ ద్వీపదేశాల్లోనూ కరోనా ప్రవేశించింది. అతిచిన్న ద్వీపదేశం కిరిబాటి కూడా వైరస్ ధాటికి గురైంది. కరోనా మహమ్మారి ప్రపంచదేశాల్లో వెలుగుచూడగానే, సరిహద్దులు మూసేసిన దేశాల్లో కిరిబాటి ముందు వరుసలో ఉంటుంది. ఇటీవలే సరిహద్దులు తెరిచిన ఈ దీవి గత రెండేళ్లుగా విదేశాల్లో చిక్కుకుపోయిన తమ పౌరులను స్వదేశానికి తరలించింది. ఈ క్రమంలో కిరిబాటిలోనూ కరోనా వ్యాప్తి మొదలైంది. పేద దేశం కావడంతో కరోనా సంక్షోభాన్ని తట్టుకోవడం శక్తికి మించిన పనైంది. ఈ నేపథ్యంలో, భారత్ బాసటగా నిలిచింది. వైద్య పరికరాలను భారీ ఎత్తున కిరిబాటికి పంపించింది. పల్స్ ఆక్సీమీటర్లు, పీపీఈ కిట్లు, కొవిడ్ చికిత్సలో ఉపయోగించే అత్యవసర ఔషధాలు, అత్యవసర సహాయ సామగ్రి తరలించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. కాగా, భారత్ పంపిన వస్తు సరంజామాను కిరిబాటికి చేరవేయడంలో ఆస్ట్రేలియా సాయపడింది.

# బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు







పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు నియోజవర్గ స్థాయి మెదక్ పార్లమెంట్ సన్నాక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నిక చాలా ముఖ్యం. ఎంపీగా వెంకట్రామ రెడ్డి గెలవడం ఎంతో ముఖ్యం.కాంగ్రెస్ నిజ స్వరూపం నాలుగు నెలల్లో బయట పడింది.ప్రజల్ని నట్టేట ముంచింది.బిజెపి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచింది. పేదల నడ్డి విరిచింది. పేదరికం పెరిగింది, ఆకలి పెరిగింది.పదేళ్ల బిజెపి పాలనలో బాగుపడ్డది ఎవరు ఉన్నారు.దేశంలో 157 మెడికల్ కళాశాల ఇస్తే, ఒక్కటి తెలంగాణకు ఇవ్వలేదు.కేసీఆర్ మాత్రం మన పిల్లలు మన జిల్లాలో చదవాలని సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు.కెసిఆర్ వచ్చాక ఏ ఒక్కరూ బిందెలు పట్టుకొని రోడ్డు మీదకు రాలేదు.ఇప్పుడు నీటి కష్టాలు, బిందెలు కనిపిస్తున్నాయి.హామీలు అమలు చేయని కాంగ్రెస్ ఇంటి వద్దకు వస్తే, చీపురు కట్టలు పట్టుకొని దంచాలే.కల్యాణ లక్ష్మి ఇవ్వలేదు. తులం బంగారం లేదు.నాలుగు వేలు ఇస్తా అన్నావ్ పింఛన్. 42 లక్షల అక్కా చెల్లెళ్ళ కాళ్ళు ఒత్తుతావా రేవంత్ రెడ్డి.ఎంపీలు గెలిపించండి. వాళ్ళను ప్రశ్నించే బాధ్యత మేము తీసుకుంటాం.నిరుద్యోగులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. నిరుద్యోగ భృతి అని మాట తప్పింది.స్కూటీ ఇస్తా అని మాట తప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం.రుణమాఫీ చేస్తా అని మాట తప్పింది.బిజెపి వాళ్ళు అనేక హామీ ఇచ్చి మాట తప్పారు.ఉద్యోగాలు ఇవ్వడంలో మోసం. గ్యాస్ వెయ్యి పెంచి వంద దించుతారు.ఇక్కడ పోటీ చేసే బిజెపి రఘునందన్ మాటలకు హద్దు అదుపు లేదు.ఎడ్లు ఇస్తా అన్నడు, నాగలి ఇస్తా అన్నాడు. ఎన్నో చెప్పాడు.అందుకే మొన్నటి ఎన్నికల్లో దుబ్బాక ప్రజలు ఓడగొట్టారు.దుబ్బాకలో చెల్లని రూపాయి పటాన్ చెరులో చెల్లుతుందావెంకట్రామ రెడ్డి నాన్ లోకల్ అని ప్రచారం చేయడం సరికాదు.ఇక్కడి వ్యక్తి. ఇక్కడే ఇల్లు ఉంది. ఇక్కడే కుటుంబం ఉంది.నాడు జెడ్ పి టి సి గా ఇక్కడ రఘునందన్ ఎలా పోటీ చేశారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో బిజెపి, బియూరెస్ కలిసిందని అబద్ధాలు చెప్పారు.నిజం ఏంటంటే బిజెపి, కాంగ్రెస్ కలిశాయి. ఇద్దరు కలిసి బీ ఆర్ ఎస్ ను ఓడించే ప్రయత్నం చేస్తున్నాయి.వెంకట్రామ రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలి.పేద పిల్లల కోసం వంద కోట్ల ట్రస్ట్ ఏర్పాటు చేస్తా అన్నారు.నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ కడతా అన్నారు.నెల రోజులు కష్టపడి వెంకట్రామ రెడ్డి ని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా.అబద్ధాలు ప్రచారం చేసి గెలవాలనుకునే వారికి బుద్ధి చెప్పాలని కోరుతున్నా.మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ రెడ్డి కామెంట్స్.పటాన్ చెరు అంటే మిని ఇండియా. ఇక్కడి ప్రజలు ఎంతో విజ్ఞత గలవారు.మహిపాల్ రెడ్డి ని ఎలా ఆదరించారో, నన్నూ ఆదరించాలని కోరుతున్నా.అధికారిగా పని చేశా, ఎంపీగా ఇంకా బాగా చేస్తానుపార్లమెంట్ లో మెదక్, తెలంగాణ గొంతు విప్పుతా.అఖండ విజయం నాకు ఇవ్వాలని కోరుతున్నా.నెల రోజులు నా కోసం పని చేయండి. వచ్చే 5 ఏళ్లు మీ కోసం సేవ చేస్తా.మీ కుటుంబ సభ్యుడిగా ఉంటా. మీకు సేవలు అందిస్తా.రాజకీయ గ్రూపులు నాకు లేవు. ప్రజలను నమ్మాను. మీరు నన్ను నమ్మండి. ఆదరించండి. అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి సంగారెడ్డి బీజేపీ ఇంచార్జ్ పులిమామిడి రాజు

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



సంగారెడ్డి జిల్లా జనవాహిని న్యూస్ బ్యూరో శ్రీనివాస్ :- బిజెపి పులి మామిడి రాజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు ఈ కార్యక్రమంలోఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధుఎంపీ అభ్యర్థి నీలం మధుతో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి ని కలిసిన పులిమామిడి రాజు, పాల్గొన్న హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీకి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిన పులి మామిడి రాజును సీఎం అభినందించారు.

### దీపాదాస్ మున్షీతో భేటీ..

అంతకుముందు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షి ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిశారు. కొద్దిసేపు ఆమె పార్టీ వ్యవహారాలపై నీలం మధు, పులి మామిడి రాజుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో పులి మామిడి రాజుకు దీపాదాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఉన్నారు, గత అసెంబ్లీ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి మామిడి రాజు ఈ ఎంపీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో పార్టీ మరింత బలం చేకూరిందని వారు తెలుపడం జరిగింది.



# సంగారెడ్డి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా వంగేటి రాజిరెడ్డి నియామకం

## జిల్లా మహిళా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు



జిన్నారం జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై నియమక పత్రాన్ని అందుకున్న జిన్నారం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు వంగేటి రాజి రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయడం జరిగింది. పార్టీలో కష్టపడ్డ వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని పార్టీ కష్టపడ్డ వారిని ఎప్పుడు మరువదని అందర్నీ గుండెల్లో పెట్టి చూసుకుంటుందని ఆయన అన్నారు రాజిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని నాకు సహకరించిన పెద్దలందరికీ మరి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కి ప్రతి నాయకులకు కార్యకర్తకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఇంకా నాపై భారం ఎక్కువ అయిందని పార్టీకి కష్టపడి అహర్నిశలు నిరంతరం సేవలందిస్తానని నన్ను నమ్మి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్క బీజేపీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు పార్టీ కష్టపడ్డ వారిని గుర్తింపు వస్తుందని అది ఎవరు మర్చిపోవద్దని రాజిరెడ్డి అందరికీ తెలియపరిచారు నాయకులు కార్యకర్తలు రాజిరెడ్డికి ప్రత్యక్ష శుభాకాంక్షలు తెలపండి జరిగింది.